నవ తెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

శనివారం డిసెంబర్ 28. 2024 www.navatelangana.com

భార్య ఆచూకీ కోసం పోలీసులను ఆశ్రయించిన భర్త



నవతెలంగాణ- నవాబ్‌పేట

మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన దీపిక 22 సంవత్సరాలు. ఈ నెల 25వ తేదీ నుండి ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఎక్కడ చూసినా కనిపించడం లేదని దీపిక ఆచూకీ కనబడడం లేదని భర్త లక్ష్మినారాయణ(45)పోలీసుల ఫిర్యాదు చేశారు.బంధువుల దగ్గరికి వెళ్ళాడేమోనని వెతికి చూడగా బంధువులతో ఫోన్‌లో ఎవరిని అడిగినా తమ దగ్గరకు రాలేదని తెలుసుకొని ఎక్కడ వెతికిన ఆచూకీ కన బడడం లేదని ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులను ఆశ్రయించారు.ఈ సందర్భంగా ఎస్సై విక్రం కేసు నమోదు చేసి ఆచూకీ కనిపెట్టేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రాష్ట్ర స్థాయి సిఎంకప్ పోటీలు ప్రారంభం

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



రాష్ట్ర స్థాయి సీఎం.కప్ పోటీలు మహబూబ్ నగర్ డిఎస్‌ఎ స్టేడియంలో శుక్రవారం ప్రారంభం అయ్యాయి. తొలుత మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం పట్ల రెండు నిమిషాలు సంతాపం ప్రకటించారు. అధికారిక కార్యక్రమాలను రాష్ట్రప్రభుత్వం రద్దు చేయడంతో అధికా రులతోటే ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.కబడ్డీ,నెట్ బాల్ క్రీడలలో రాష్ట్ర స్థాయి సి.ఎం.కప్ పోటీలు మహబూబ్ నగర్ లో నిర్వహిస్తున్నారు. కబడ్డీ పోటీలు శుక్రవారం ఎటువంటి ఆర్భాటం లేకుండా సాధారణంగా ప్రారంభించారు. ఈ పోటీలలో జిల్లా యువజన,క్రీడల అధికారి శ్రీనివాస్,క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జీపీ సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె : జేఏసీ



నవ తెలంగాణ మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే నిరవధిక సమ్మె చేపడుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.శుక్రవారం తెలంగాణ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మొదటి రోజు సమ్మెలో మున్సిపల్ టౌన్ హాల్ నుంచి భారీ ర్యాలీగా తెలంగాణ చివరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,టీయూసీఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఎన్నో రూపాలుగా దశల వారి ఆందోళన చేసిన, చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టిన, కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. శుక్ర ,శనివారం చేపట్టిన టోకెన్ సమ్మె ద్వారా అయినా సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస వేతనాలు అమలు పరచాలని, పిఎఫ్ ,ఈఎస్ఐ, పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని ,బీమా సౌకర్యం 10 లక్షలు ఇవ్వాలన్నారు. ఇందులో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సిఐటియు టౌన్ కన్వీనర్ రాజ్ కుమార్, టియు సి ఐ నాయకులు బాలు, ఎం వెంకటేష్ గౌడ్, కురుమన్న, నారాయణ, మైబు, చంద్రమ్మ, శివరాములు, వెంకటయ్య, వెంకట రాములు, సెడ్రిక్, పాల్గొన్నారు.

ఏకాగ్రతతో చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి :ఎమ్మెల్యే



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఏకాగ్రతతో చదువుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పట్టణం లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ (బి) ను ఈరోజు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ సమస్యలను వీలైనంత త్వరగా తీరుస్తామని, మీరంతా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు ప్రిపరేషన్ కావాలని, మీకు అండగా ఉంటూ కావాల్సిన మెటీరియల్స్ ను అందుకు సంబంధించిన పుస్తకాలు, లైబ్రరీ కి కావలసిన అన్ని పుస్తకాలు ఉచితంగా అందిస్తానని హామీ ఇచ్చారు. రానున్న 2-3 సంవత్సరాలు ఏకాగ్రత తో చదివి మంచి స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, బుద్దారం సుధాకర్ రెడ్డి, వార్డెన్ మధులత, కాలనీ ప్రముఖులు బాలయ్య, చంద్రశేఖర్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని పేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి రూ.12,000 ఇస్తామని ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని భూములను పేదలను గ్రామసభలు ఏర్పాటు చేసి గుర్తించి వారికి సంవత్సరానికి రూ.12,000 ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశాలలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ జగన్, కడియాల మోహన్,కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల కురుమయ్య,టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మయ్య లు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పడే సంవత్సరం గడుస్తున్న నిరుపేదలకు 12,000 రూపాయలు అమలు చేయలేదన్నారు. ఈ రెండు మూడు రోజుల్లో ఇస్తామని చెప్పన ప్రభుత్వం లబ్ధిదారులను ఏ రకంగా గుర్తించారో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలు కనుకూలంగా ఉపాధి కూలీ రోజుకు ఆరు వందల ఇవ్వాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు కూలీలకు 12వేల ఇవ్వలేదన్నారు. గత సంవత్సరం డబ్బులతో పాటు ఈ ప్పుడు ఇచ్చే 6000 రూపాయలు కలిపి మొత్తం 18 వేల రూపాయలు కూలీల అకౌంట్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు తక్షణమే గ్రామసభలు ఏర్పాటు చేసి సంక్రాంతిలోపు కోలీల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చర్మకారుల సంఘం ఉపాధ్యక్షులు ఆది విష్ణు, మెట్ల సంఘం జిల్లా నాయకులు యాదయ్య నాసా కర్ష సంఘం జిల్లా నాయకులు గాజుల పాండు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

నవతెలంగాణ -గండీడ్

మండల పరిధిలోని పంచాంగల్ తాండ లో అనుమానాస్పద స్థితిలోయువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్ఐ శేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండకు చెందిన రఘువీర్(26) ఇంటి కాంపౌండ్ లో బాత్రూం ముందు అనుమానాస్పదంగా మృతి చెందడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు,ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.మృతుని చిన్ననాయన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

చిగురుటాకులా వణుకుతున్న

పాలమూరు

- ఏజెన్సీ ప్రాంతంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- 21 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు
- ఏజెన్సీలో అత్యల్పంగా 12 డిగ్రీలు
- వాతావరణ మార్పులతో దిగుబడులపై ప్రభావం

జిల్లాలో పడిపోతున్న ఉష్ణోగ్రతల వల్ల ఉమ్మడి జిల్లా చిగురుటాకులా వణికిపోతుంది.చిగురుటాకుల వనికే చలికి తొడు రాత్రి ,పగలు తేడా లేకుండా మంచు కురుస్తోంది.అత్యల్పంగా 21 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదుకాగా ఏజెన్సీ ప్రాంతమైన నల్లమలలో 12 డిగ్రీలకు పడిపోయాయి.వేసవిలోనే చల్లటి గాలులు వీచే నల్లమలలో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చెంచులు, గిరిజనులు నల్లమలవాసులు వణికిపోతున్నారు.అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కావడం 15 రోజులుగా మంచు కురుస్తుండటంతో వ్యవసాయ దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని రైతులు అన్నారు.





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉదయం 10 దాటినా మంచు కురుస్తూనే ఉంది. ఒకవైపు ఎముకలు కొరికే చలి మరోవైపు తుంపర కురుస్తుండంతో పాలమూరు ప్రజలు వణికిపోతున్నారు. జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్ల జిల్లాలో వ్యవసాయ పనులపై తీవ్రప్రభావం పడుతోంది.మైదాన ప్రాంతమైన మహబూబ్‌నగర్ జిల్లాలో గురువారం 21 డిగ్రీలు, గద్వాలలో 19 డిగ్రీలు, వనపర్తిలో 20 డిగ్రీలు, నారాయణపేటలో 22 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యింది. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా 24 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద అయ్యాయని వాతావరణ శాఖ అధికారులు చేప్పారు.నాగర్‌కర్నూల్‌లో 18 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా నల్లమల ప్రాంతమైన అచ్చంపేట, అమ్రబాద్, పదర, వంకేశ్వరరం చెంచు పెంటల్లో 12 డిగ్రీలకు పడిపోయింది.ఉ ష్ణోగ్రతలు పడిపోవడంతో జిల్లా ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో చల్లటి గాలులతో పాటు తుంపర వర్షాలు పడుతుండటంతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. ఉదయం 10 దాటినా చలి వీడటం లేదు. దుప్పటి లేనిదే వ్యవసాయ పనులకు వెల్లడం కష్టంగా మారింది.దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచులు పెంటల్లోని గుడిసెలను వీడటం లేదు. చలి వల్ల చెంచులు అటవీ ఫలాల కోసం అడవికి వెళ్లడం మానేషారు. రాత్రి, పగలు తేడా లేకుండా వణికించే చలితో చెంచులు మంచం పడుతున్నారు. ఇక వ్యవసాయదారుల విషయానికొస్తే పొలం పనులకు వెళ్లాలంటే రైతులు జంకుతున్నారు. ఇక వనపర్తి,గద్వాల జిల్లాల పరిధిలో ఉండే కృష్ణ, తుంగబద్ర నదుల ప్రభావం తీవ్రంగా ఉంది. చలితీవ్రతకు వృద్ధులు, పిల్లలు ఆస్తమా బారిన పడుతున్నారని అ గ్రామస్తులు తెలిపారు.

దిగుబడులపై ప్రభావం

జిల్లాలో ఉన్న వాతావరణ పరిస్థితుల వల్ల వ్యవసాయ పంటలపై తీవ్ర ప్రభావం పడనున్నది. ముఖ్యంగా మిర్చి పంట పూత, కాత వచ్చే దశలో వాతావరణం చల్లబడటంతో దిగుబడి తగ్గే అవకాశమున్నది.ముఖ్యంగా మంచుతో పూత బూడిద తెగులు వస్తోంది. మామిడి కాయ పూత దశకు చేరుకున్నది. ఇంకా కూరగాయల తోటలు, వేరుశనగ పంటలపై ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటువంటి సమయంలో రైతులకు వ్యవసాయ, ఉద్యాన వన నిపుణులు సలహాలు సూచనలు ఇవ్వాలని రైతు సంఘాల నాయకులు కోరారు.

అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి



నవతెలంగాణ-మహబూబ్ నగర్

అంబేద్కరును అవమానపరిచిన అమిత్‌షా మంత్రివర్గం నుంచి తొలగించాలని తెలంగాణ చౌరస్తాలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన నిరసన ఉద్దేశించి సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ టౌన్ కన్వీనర్ జి రాజ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను ఎగతాళి చేసి మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను తక్షణమే భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానపరిచిన విషయంపై దేశ ప్రధాని అమిత్‌షాకు వత్తాసు పలకడం దుర్మార్గమన్నారు. సీఐటీయూ కార్మిక వర్గం తరపున రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పలు హక్కులు కల్పించిందని నేడు మోడీ వారి ద్వయం దేశ సంపదను దోచుకుంటూ రాజ్యాంగాన్ని నిర్వీర్యపరచడానికి ప్రజాస్వామ్య హక్కులు సమాన హక్కులు లేకుండా చేయాలని చూస్తున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వెంకటేష్, జి నారాయణ, దేవుడు, నాగరాజు, చంద్రమ్మ , సేవియా, చెన్నయ్యలి తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ ఆధ్వర్యం లో ధర్నా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సందర్భంలో రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం. తక్షణమే అమిత్ షా క్షమాపణ చెప్పడంతో పాటు తన పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ పేరు ఉచ్చరించడమే నేరం అన్నట్లుగా అసహనం ప్రదర్శించడం బీజేపీ, ఆర్ ఎస్ఎస్ తన వక్ర బుద్ధుని చూపించింది.ఈ కార్యక్రమంలో సురేందర్,నారాయణ,సత్యమ్మ, పద్మ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



బాలోత్సవం.. పిల్లల్లో ఉత్సాహం

- ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి
- ఆటపాట రాతతో అలరించిన పండుగ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పిల్లల మరి బాలోత్సవం పేరు చెప్పితే పిల్లల్లో ఉత్సాహం పెరగాలని, ప్రతి ఏటా విస్తరించి విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణం లో బృందావన్ గార్డెన్ లో 3 బాలోత్సవంలో పాల్గొని ప్రసంగిస్తూ పిల్లల లో దాగిన నైపుణ్యాలను వెలికితీసే బృహత్తరమైన కార్యక్రమం అని అన్నారు. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఈ కమిటీ కృషి చేయాలని తెలిపారు. పిల్లల ఆటపాటలు చూస్తే ఎంతో ఆనందంగా ఉందని ప్రభుత్వం తరపున వచ్చే ఏడాదికి పూర్తి సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. అవసరమైతే జిల్లా కేంద్రంలో ఉన్న శిల్పారామంలో ఏర్పాటు చేసుకున్నందకు ప్రభుత్వం తరపున సహకారం అందిస్తుందన్నారు ముందుండి నడిపిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని, ఇక్కడ రాగానే మనసు సంతోషంతో నిండిపోయిందన్నారు. అంతకు ముందు బాలోత్సవం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ మన్మోహన్ సింగ్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పిల్లల మారి బాలోత్సవం కమిటీ అధ్యక్షులు బి జనార్ధన్ మాట్లాడుతూ మన స్థానిక ఎమ్మెల్యే విద్యార్థులు విద్య అంటే ఎంతో ఆప్యా యతగా గౌరవంగా మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. రెండు రోజుల పిల్లల పండుగ కు కమిటీ తరవున అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేశారు. 46 రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చిన్నారుల ఆటపాటలు అందర్నీ ఆనందాల మధ్య ఈ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, పిల్లల మర్రి బాలోత్సవం అధ్యక్షులు బెక్కం జనార్ధన్, డాక్టర్ ప్రీతి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ మహేష్ వీణ పారిశ్రామికవేత్త అక్కినేని నారాయణరావు కమిటీ కోశాధికారి వీరాంజనేయులు, అశోక్, కౌన్సిలర్ ప్రశాంత్, బుద్దారం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళ్లు





మహబూబ్ నగర్ : భారతదేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గొప్ప మేధావిని భారతదేశం కోల్పోయిందని వారి మరణం దేశానికి తీరని లోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు ఎస్ పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అవేజ్, సంజీవ్ రెడ్డి, ఫయిమ్, పట్టణ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు దాసరి శ్యామ్యుల్, బుద్దారం సుధాకర్ రెడ్డి, ఫ్రాంజ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ : భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మృతి చెందటంతో మన దేశానికి తీరని లోటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దయపల్లి గేటు బస్టాండ్ కూడలి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ నాయక్, కేసర్ వెంకట్ రెడ్డి. దత్తాత్రేయ, రఫిక్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య బద్రి నాయక్, బిలియా నాయక్ పలువురు ఉన్నారు.

మహమ్మదాబాద్: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని కమతం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,మాజీ ఎంపిటిసి చెన్నయ్య, అనంతయ్య గుప్తా, ముకుందం,సురేష్,పత్తి గోపాల్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

31న డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలి

- నిబంధనల మేరకు చర్యలు
- అతిచేస్తే ఎవరినీ వదలొద్దు
- రాత్రి 12 గంటల వరకే రోడ్లపై అనుమతించండి
- పోలీసులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆదేశాలు

నవతెలంగాణ- బాలానగర్



పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న దృష్ట్యా ఈనెల 31 వ తేదీ రాత్రి కొత్త సంవత్సరం రోజున జడ్చర్ల నియోజకవర్గం అంతటా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. రోడ్లపైన ఎవరిని అనుమతించరాదని సూచించారు.నిందితులు ఎవరైనా వారిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు.రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడ లోని ఆయన స్వగృహంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జడ్చర్ల పట్టణ, గ్రామీణ పోలీసు అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, కొత్త సంవత్సరం రోజున ఆనందంగా ఉండాలన్నారు.మద్యం తాగి రోడ్ల మీదకు రావడం వల్ల ప్రమాదాలు జరిగే అవకా శాలు ఎక్కువగా ఉంటాయని ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలనిపోలీసులను ఆదేశించారు.

కాంగ్రెస్ నా కన్నతల్లి లాంటిది

- పార్టీ బహిష్కరణ కలచివేసింది.
- కాంగ్రెస్ నాయకులు తానెం రాజు

నవతెలంగాణ -నవాబ్ పేట.

.ప్రాణం ఉన్నంత వరకు పార్టీని వీడను అని కాంగ్రెస్ పార్టీ తనకు కన్నతల్లి లాంటిది అని బహిష్కృత కాంగ్రెస్ నాయకులు తానెం రాజు భావోద్వేగ ప్రకటన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.తాను ఉద్దేశపూర్వకంగా అలా చేయలేదు అని పార్టీ కష్ట కాలంలో కాకర్ల పహాడ్ గ్రామంలో కీలకమైన పాత్ర పోషించిన నాడు తనకు గుర్తుకు వచ్చిందని, ఆ నాడు పడ్డ కష్టాల ఫలితంగా తనకు చైర్మన్ పదవి లభిస్తుందని కళలు కన్నానని ఆవేదన వ్యక్తంచేశారు.పనిచేయని వారికి పదవులు దక్కించుకున్నారన్నారు. తానేమి పాపం చేశానో చెప్పాలని డిమాండ్ చేశారు.గురువారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని సాయంత్రం వదిలి వేశారు. మండల పరిధిలోని పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని రాజు అడ్డుకుంటాడని ముందస్తు సమాచారం ఉండడంతో పల్లి చేను దగ్గర కాపలాగా ఉన్న ఆయన దగ్గరకి తెల్లవారు జామున మూడు వాహనాలలో వెళ్లిన పోలీసులు అదుపులోకి తీసుకొని నేరుగా ఆయనను నవాబుపేట పోలీస్ స్టేషన్ కు తరలించి కార్యక్రమం సజావుగా ముగిసిన తర్వాత వదిలి వేశారు. రాజును పోలీసులు తమ చెర నుండి వదిలి వేసిన కొంత సమయం తర్వాత ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు.చైర్మన్ పదవిని కాకర్ల పహాడ్ గ్రామానికి చెందిన తిప్పిరెడ్డి జగన్మోహన్ రెడ్డికి ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ తానెం రాజు పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి సోషల్ మీడియాలో కాంగ్రెస్ నాయకులను వ్యక్తిగతంగా దూషించాడని అందువల్లనే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేశానని రామచంద్రయ్య తెలిపారు. పార్టీ నుండి తానెం రాజును గురువారం బహిష్కరించడం జరిగిందని, ఇకనుండి ఆయనకు పార్టీతో ఎలాంటి సంబంధాలు ఉండవని,పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనకు ఎవరు పాల్పడినా వారిని పార్టీ నుండి నాలుగు సంవత్స రాలు బహిష్కరించడం జరుగు తుందని అయన హెచ్చరించారు. కాగా పార్టీలో సుదీర్ఘకాలం నుండి ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం, పార్టీ అభ్యర్థుల గెలుపు స్వచ్ఛందంగా పనిచేస్తున్న తనను పార్టీ నుండి బహిష్కరించే అధికారం రామచంద్రయ్యకు లేదని, తాను ఒకవేళ తప్పు చేసి ఉంటే తనకు పార్టీ షోకాజ్ నోటీస్ జారీ చేసి వివరణ తీసుకుని, తన వివరణ సమంజసంగా లేకుంటే ఆ తర్వాత పార్టీ నుండి సస్పెండ్ చేయాల్సి ఉండేదని ఏకపక్షంగా తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం తగదని ఆ పార్టీ బహిష్కృత నేత తానెం రాజు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి భాధ పడ్డారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాను కాంగ్రెస్ పార్టీని వీడబోనని, తన చివరి శ్వాస వరకు పార్టీలోనే ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీలోనే ఉండి తుది శ్వాస విడుస్తానని, ఊపిరి ఉన్నంతవరకు తన లాంటి కాంగ్రెస్ పార్టీ నాయకుడికి అన్యాయం జరగకుండా పోరాడుతానని అన్నారు.

ఆర్థిక సహాయం

నవతెలంగాణ- పెబ్బేర్



పెబ్బేరు పురపాలక కేంద్రం చెల్లిమిళ్ల కిష్టారెడ్డిపేట ఆరో వార్డుకు చెందిన బొల్లెద్దుల ఎల్లయ్య మృతి చెందాడు. ఈ విషయాన్ని చెల్లిమిళ్ల కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు మేఘన భరోసా అభయ హస్తం కింద 5000/-రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రాములు, సలీమ్,దేవన్న గౌడ్,తిరుపతయ్య నాయుడు, మేస్త్రి రాముడు, గోనెలా రాజు, శివన్న, కంచె నరసింహ,సంజు, నాయకులు ఉన్నారు.

వనపర్తి జిల్లా ముఖచిత్ర కాలమానిని ఆవిష్కరణ

నవతెలంగాణ- వనపర్తి



వనపర్తి జిల్లా ముఖచిత్ర కాలమానిని కీర్తిశేషులు, మాజీ ఎమ్మెల్యే అయ్యప్ప కుటుంబ సభ్యులు, మార్కెట్ చైర్మన్, మాజీ స్టేట్ బోర్డ్ మెంబర్, ఆటో కార్మికులు వేర్వేరుగా శుక్రవారం ఆవిష్కరించారు. వనపర్తి చరిత్ర గురించి ఒక క్యాలెండర్లో రూపకల్పన చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ను అభినందించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పిటిసి విశ్వేశ్వర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ శాఖ మాజీ బోర్డు మెంబర్ తిరుమల మహేష్, కౌన్సిలర్ ఖాజా, రామ్ రెడ్డి, నరసింహ, కొత్తగొల్ల శంకర్, గౌని కాడి యాదయ్య, కే.బి నరసింహ, సతీష్, రాములు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ, పట్టణ వ్యవసాయ కూలీలకు రూ. 12 వేల ఇవ్వాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు



నవతెలంగాణ- వనపర్తి

ఉపాధి పనులతో నిమిత్తం లేకుండా గ్రామీణ పట్టణ వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల అంజనేయులు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట అంజనేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి లక్ష్మి, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ అన్నారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్. బాల్య నాయక్ అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారంగా భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్న పథకానికి కొన్ని నిబంధనలను తీసుకొచ్చి గ్రామీణ, పట్టణ పేదలందరికీ వర్తింప చేయని విధానాన్ని తీసుకురావడం సరైనది కాదన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద 100 రోజులు పూర్తి చేసిన పేద కుటుంబాలకు మాత్రమే 12 వేల రూపాయలు ఇస్తామని ఇచ్చిన ప్రకటనను విరమించు కోవాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేవలం గ్రామీణ ప్రాంతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం మున్సిపాలిటీలను పెంచి మున్సిపాలిటీలలో ఉన్న పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని వర్తింపజేయకుండా ఆపుదల చేసిందన్నారు. ప్రభుత్వం విధించిన నిబంధన ప్రకారమైతే మున్సిపల్ పట్టణాల్లో ఉన్న పేద కుటుంబాలకు 12వేల రూపాయల భరోసా పథకం వర్తించదన్నారు.కాబట్టి ఉపాధితో నిమిత్తం లేకుండా గ్రామీణ, పట్టణ పేదలందరికీ చేతివృత్తిదారులకు, సంచార జీవులకు 12 వేల రూపాయలు ఏకకాలంలో ఇచ్చి ఆదుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాచర్ల సంఘం జిల్లా కన్వీనర్ గౌరయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, గ్రామ పంచాయితీ వర్కర్ల యూనియన్ జిల్లా నాయకులు ఆంజనేయ రెడ్డి, లక్ష్మి వాచర్ల కథలయ్యా దస్తగిరి, పుల్లయ్య సవరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- మూడు రోజులు నుంచి నిరహార దీక్షలు



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, మండల కార్యదర్శి బాల్య నాయక్

నవతెలంగాణ- పానగల్

ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి ,మండల కార్యదర్శి ఎం బాల్య నాయక్ అన్నారు.పానగల్ మండల పరిధిలోని రేమద్దుల గ్రామంలో నిరాహార దీక్షలు మూడో రోజుకు చేరింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరిం చాలన్నారు. ఈ దీక్షను సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ పాన్గల్ మండల కమిటీ సంపూర్ణంగా మద్దతూను ప్రకటించామన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కారం చేయవలసిన ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలి కాలయాపన చేస్తుందన్నారు. తప్ప ప్రజా సమస్యల పరిష్కారం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. ఆ గ్రామంలో ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు డ్రైనేజ్ కాశీం నగర్ టు రేముదుల రోడ్డు డ్రైనేజ్ ఉన్నత పాఠశాల బిల్డింగ్ నిర్మించాలన్నారు. రేషన్ కార్డు, పింఛన్ ఇందిరమ్మ ఇల్లు మౌలిక సమస్యలను పరిష్కరించాలని చేపడుతున్న ఈ దీక్షను మద్దతులు ప్రకటించారన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు భగత్ ,ఎం వెంకటయ్య, నాయకులు కమలాకర్, బాల్‌రెడ్డి,ఎండి ఖాజా,మల్లేష్ ,నిరంజన్,బాల్‌రెడ్డి పాల్గొన్నారు

క్రిస్మస్ వేడుకలో సంబురాలు

పలు సన్నివేశాల్లో చిన్నారులు...

నవతెలంగాణ -మదనాపురం

మదనాపురం మండలంలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా చర్చిలలో యేసు క్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకుని బుధవారం కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చర్చి ఫాదర్లు వాక్య ఉపదేశం చేశారు.చిన్నారులు పలు సన్నివేశాల్లో పాత్రలు చేసి యేసు క్రీస్తు పుట్టినరోజు వైభవాన్ని చాటారు.మరికొందరు నృత్యాలు చేసి అలరించారు.



జీపీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- గ్రామ పంచాయతీ ఉద్యోగుల జేపీసీ పిలుపు



నవతెలంగాణ -వనపర్తి

గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగుల జేఏసీ పిలుపునిచ్చింది. తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలో మర్రికుంట పాలకేంద్రం నుండి పాత కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సభను నిర్వహించారు.సభకు అధ్యక్ష వర్గంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్లరాజు, టియుసిఐ జిల్లా నాయ కులు గణేష్ లు అధ్యక్షత వహించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ టియుసిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి అరుణ్ కుమార్ లు పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని గ్రీన్ చాలన్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. రెండవ పిఆర్సి పరిధిలోకి గ్రామ పంచాయతీ సిబ్బందిని తీసుకురావాలన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు కేటగిరీల వారీగా చెల్లించాలన్నారు. జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేటగిరి లన్నింటిని కొనసాగించా లన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించా లన్నారు. అర్హులైన సిబ్బందిని ప్రమోషన్లు కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలన్నారు. ఇన్సూరెన్స్ ఈఎస్ఐపి సౌకర్యం కల్పించా లన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుచే యాలన్నారు. పంచాయతీ సిబ్బంది అందరిని పర్మినెంట్ చేయా లన్నారు. వేతనాలు పెంచాలని, ఆన్‌లైన్ నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేసి నేరుగా వారికి కూడా వేతనాలు చెల్లించాలన్నారు. పంచాయతీల అవసరాల ప్రాతిపదికన కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్ల పథకాలు కేటాయించాలన్నారు. చనిపోయిన, అనారోగ్యానికి గురైన కార్మికుల కుటుంబాల సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్పందించ కుంటే నిరవధిక సమ్మెకు వెనుకడుగు వేయమని నేతలు హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ జేఏసీ జిల్లా నాయకులు బొబ్బిలి నిక్సన్, ఏదుట్ల పురుమయ్య, సుబ్బయ్య, కరీం, హనీఫ్, శ్రీను,దాసు,ఎల్లయ్య, పుష్ప. మధు. గోవిందమ్మ. నరేష్. జిల్లాలోని గ్రామపం చాయతీ కార్మికులు పాల్గొన్నారు.





మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ ప్రత్యేక పాత్ర
- వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి
- భారత మాజీ ప్రధాని డా"మన్మోహన్ సింగ్ కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి


వనపర్తిలో..

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అత్యంత వ్యూహాత్మకంగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్ర బిల్లును ఆమోదింపజేసిన ఆర్థిక అసమాన్యుడు, భారతదేశ ఆర్థిక స్థిరత్వం కోసం ఎన్నో మహత్తరమైన పథకాలను రూపొందించిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ హస్తమయం దేశానికి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు భారతదేశ ప్రధానిగా, 33 ఏళ్ల పాటు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగినాయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందినట్లు వచ్చిన వార్త దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు.

పెబ్బేర్ : భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కు పెబ్బేరు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌర స్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం యొక్క 14వ ప్రధానమంత్రిగా ఆయన డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి ఎనలేని సేవలు అందించిన భారతదేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు మన్మోహన్ సింగ్ నిజాయితీ మంచితనం సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలి, అలాంటి గొప్ప నాయకుడు మన్మోహన్ సింగ్ అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశా నుసారం నివాళులు అర్పించారు. వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సాగర్ నాయకులు దయాకర్ రెడ్డి, సురేందర్ గౌడ్, రామన్ గౌడ్, రవీందర్ నాయుడు, నరసింహ నాయుడు జగదీశ్ రెడ్డి, రాముల యాదవ్ యుగేందర్ సత్యనారాయణ రెడ్డి, రాధాకృష్ణ, రాములు, శివ, బాల గౌడ్, వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం: దేశ ఆర్థిక మార్గదర్శి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ గజ్జల నాగన్న అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి శుక్రవారం నాడు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకం మన్మోహన్ హయంలోనే ప్రారంభించారని గుర్తు చేశారు.అణు ఒప్పందం, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్,సమాచార హక్కు చట్టం వంటి కీలక సంస్కరణలకు పునాది వేశారన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ,మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్,నాయకులు వెంకట్ నారాయణ ,నాగన్న యాదవ్, అంజద్ అలీ,ఆవుల రాఘవేంద్ర, హను మాన్ రావు,బాలస్వామి,మహేష్ కుమార్, కోటేశ్వర్, రామకృష్ణ,శేఖర్ రెడ్డి,మన్యం, మహేందర్, వెంకటన్న,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు , అమరచింత మండల కేంద్రాలలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. ఆత్మకూరు పట్టణంలో గాంధీ చౌక్ నందు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా నుభావుడు ఆర్థిక మేధావి అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. నల్లగొండ శ్రీనివాసులు, రహమతుల్లా, తులసి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు. అమరచింతలోఅమరచింతలో జరిగిన కార్యక్ర మంలో రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర మన్మోహన్ సింగ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల దండ వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ ,జయప్రకాష్, హనుమంతనాయక్, హరీష్ నాయక్ ,తిరుమలేశ్, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడం లాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచం లోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి, కౌన్సిలర్ చంద్రకళ ఎల్‌ఐసి కృష్ణ మాట్లాడారు. ప్రధానిగా పదేళ్ల పాటు ఆయన తీసుకొచ్చిన సంక్షేమ కార్యక్రమాలు పేదల జీవన ప్రమాణాలను గణనీ యంగా పెంచాయన్నారు. దేశ వ్యాప్తంగా రైతు రుణమాఫీ చేసిన ఘనత ఆయనదన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ కౌన్సిలర్స్ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ మత్స్యకార దివ్యాంగుల ఎన్ ఎస్ యు ఐ వక్స్ బోర్డ్ సభ్యులు ఐ ఎన్ టి యు సి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ అన్నారు. 2004 మే 22న దేశ 13వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందన్నారు. రాజ్యసభలో 33 సంవత్సరాలు సభ్యులుగా కొనసాగారని గుర్తు చేశారు. దేశాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన గొప్ప ఆర్థికవేత అని, హంబుల్ పొలిటిషన్, అన్ని పదవులు చేసిన నిరాడంబరతకు మారు పేరు అని కొనియాడారు. వారు ప్రధానిగా ఉన్న హయాంలో సమాచార హక్కు చట్టం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం, విద్యా హక్కు చట్టం, ఎన్నో చట్టాలను చేసి అమలు చేసిన ఘనత వారికి దక్కిందని కొనియాడారు వారు మరణం దేశానికి తీరని లోటు అని, వారి ఆత్మకు ప్రగడ సానుభూతి తెలియజేశారు.


పెబ్బేరులో..




ఆత్మకూరులో..



అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు



నవతెలంగాణ వీపనగండ్ల

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు అన్నారు. చిన్నంబాయి మండల పరిధిలోని గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఇండ్లు, వృద్ధాప్య వితంతు, దివ్యాంగుల పెన్షన్లు , రేషన్ కార్డులు ఇవ్వాలని, మౌలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్షను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో అధికారులు యాప్ ద్వారా అర్హులైన వారిని ఇండ్లను నమోదు చేయడం జరుగుతుందని, గ్రామంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా గ్రామాలలో పెంకుటిల్లలో, మట్టి మిద్దెలలో, కిరాయి ఇండ్లలో, గుడిసెలలో నివాసం ఉంటున్న కుటుంబాల అందరికీ రాజకీయ పార్టీలకు అతీతంగా నివాసం ఉంటున్న వారందరికీ కోటా నిమిత్తం లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వము ఐదు లక్షలు ఇల్లు నిర్మించుకున్న వారికి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనలు లేకుండా ఇల్లు నిర్మించుకునే వారందరికీ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు వ్యవసాయ కూలీలకు, చేతి వృత్తిదారులకు 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉపాధి పథకం పనిచేసిన కూలీలకు మాత్రమే నిబంధనలు తీసుకురావడం చాలా దారుణం అన్నారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధి పనులు పనిచేయడం ఉండదని పట్టణ ప్రాంతాలలో ఉన్న వాళ్ళ పరిస్థితి ప్రశ్నించారు. అర్హులైన కూలీల వారందరికీ కూలీల 12000 ఇవ్వాలని అని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, కూలీలకు 12000 ఎంపికలో అనరులకు మంజూరు చేస్తే పేద ప్రజలను, వ్యవసాయ కూలీలను, చేతివృత్తిదారులను సమీకరించి మండల కేంద్రం లో ఆందోళన కార్యక్రమం తీవ్రతం చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల హామీ హామీలను అమలు చేయాలని లేకుంటే దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించాలని, మండల కేంద్రానికి అసంపూర్తిగా ఉన్న బిటి రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం వెంకటేష్ గూడెం గ్రామ శాఖ కార్యదర్శి రంగన్న, గుడిసె వాసులు జయమ్మ మద్దమ్మ చిట్టెమ్మ శాంతా ఆశమ్మ సువర్ణ లక్ష్మి బుడ్డమ్మ మంజుల పెంటయ్య పోషన్న కుక్కన్న గోవిందు తదితరులు పాల్గొన్నారు

మన్మోహన్ సింగ్ మృతి పట్ల రావుల సంతాపం

నవతెలంగాణ వనపర్తి

మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో ప్రగాఢ సంతాపం ప్రకటించారు. తాను 2002 నుండి 2008 వరకు రాజ్యసభ సభ్యుడిగా, ఫ్లోర్ లీడర్ గా పనిచేశానని, మన్మోహన్ సింగ్ 2004 నుండి 2014 వరకు ప్రధాన మంత్రిగా పని చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సభలో తాను లేవనెత్తిన పలు అంశాలను ప్రస్తావిస్తూ ఆయన చెప్పిన సమాధానాలు తనకు ఇంకా గుర్తున్నా యన్నారు.. తన పదవీ కాలం చివరి రోజు ముగింపు సంద ర్భంగా..ఆయన సభలో చెప్పిన మాటలను ఎప్పటికీ మర్చిపోలేనని పేర్కొ న్నారు.అసమాన్య ఆర్థిక వేత్తను, పరిపాలన దక్షుడిని దేశం కోల్పోయిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

- బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్



నవతెలంగాణ-అచ్చంపేట

ఎన్నో రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు ధర్నా చేయడంతో కేజీబీవీల్లో విద్యార్థులకు బోధన అందక వారు నష్టపోతున్నారు. కాబట్టి సమగ్ర శిక్ష ఉద్యోగులైన కేజీబీవీ టీచర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, సీసీఓలు, సీఆర్పీలు, పీఈటీ తదితర ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం బహుజన ఉపాధ్యాయ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. మినిమం టైం స్కేలు, హెల్త్ కార్డులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులను వర్తింపజేయడం వంటి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ప్రధానోపాధ్యాయులు కంబళి రాములుతో అయ్యప్ప స్వాములు బలవంతంగా విద్యార్థి కాళ్ళు మొక్కించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బహుజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నారుమోళ్ళ రవీందర్, నాయకులు శ్రీనివాసులు, భూపతి కుమార్, రంజిత్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బహుదూరపు బాటసారి డాక్టర్ రిటైర్డ్ డీఈఓ



నవతెలంగాణ-బిజినేపల్లి

బాపూజీ బాటలో.. సత్య శోధన.. సాగుతున్న పాదయాత్రలో డాక్టర్ ఎస్.విజయ్ కుమార్ రిటైర్డ్ డీఈఓ 100 రోజులు 1000 కిలోమీటర్లు ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలను చైతన్య పరిచే పెద్ద కార్యక్రమం తన భుజం మీద వేసుకొని సాగుతున్న పాదయాత్రలో భాగంగా శుక్రవారం 87వ రోజు బిజినపల్లి నుంచి మంగనూరు వరకు పాదయాత్ర కొనసాగిందని ఆయన తెలిపారు. ఈ పాదయాత్రలో అంశాలు నైతిక ఆధ్యాత్మిక విలువలతో కూడిన పిల్లలకి విద్యకు కృషి చేయుట, ప్రకృతి, పర్యావరణం జీవవైవిధ్యాన్ని కాపాడటం, మద్యం, మత్తు మందు వాడకం నివారించుట, బాల్య వివాహాలు నిరోధించడం, కల్తీ లేని సమాజం కోసం కృషి, తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, మత్తులో జోగుతున్న యువతను మేలుకోండంటూ సాగిపోతున్న ఈ పాదయాత్రలో పాలు పంచుకోవడం మా అదృష్టం పాదయాత్రలో అనేకమంది విద్యార్థులను, యువతను, ఉపాధ్యాయులను, రైతులను చైతన్య పరుస్తూ సాగింది. కార్యక్రమంలో వెల్గొండ తాండ ఫౌండర్ బాటసారి మంగనూరు అంబేద్కర్ విజ్ఞాన జ్యోతి సంఘం వారు తిమ్మగల శ్రీనివాస్, గుడ్ల శంకర్, బోటుక హరి కృష్ణ, శివ కుమార్, లిక్క వెంకటేష్, బోటుక సూర్య శంకర్, బైని అశోక్ తదితరులున్నారు.

ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉల్లం గొండ్ల రాజు



నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన ఉల్లం గొండ్ల రాజును ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక చేసినట్లు ఏకలవ్య గ్లోబల్ ఫెటరేషన్ వ్యవస్థాపక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు కందేల ఆంజనేయులు వెల్లడించారు. అనుభవం నాయకత్వంతో ఎరుకల జాతి అభివృద్ధికి కృషి చేస్తారని మేము కోరుకుంటూ ప్రకటనలో వెల్లడించారు. ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ జాతి సంక్షేమం కోసం పనిచేస్తున్న ఒక ప్రతిష్టాత్మక సంస్థ. విద్య, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి వంటి రంగాలలో ఎరుకల సమాజానికి సేవలు అందించాలని, సంఘం భవిష్యత్తులో ఎరుకల సంస్కృతిని ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలను చేపట్టాలని ఈజీఎఫ్ కోరుకుంటుందన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామానికి చెందిన మందగళ్ళ లక్ష్మమ్మ గురువారం రాత్రి మృతి చెందారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శుక్రవారం లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. లక్ష్మమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ నిరంజన్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, యూత్ వింగ్ అధ్యక్షుడు యాదగిరి, యువ నాయకులు పోలే అశోక్, సహదేవ, మధుసూదన్ రెడ్డి, తిరుపతయ్య, చంద్రయ్య, కొండల్, బచ్చన్న, శివ, మహేష్, నారాయణ, శ్యామలయ్య గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రానికి చెందిన సామ దశరథం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. దశరథం కుటుంబానికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు రూ.10వేల ఆర్థిక సహాయం పంపించగా, ఉమ్మడి వెల్దండ మండల పరిధిలోని ఎర్రవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయి, సత్య హరిచంద్ర ఫౌండేషన్ అధ్యక్షులు రాములు యాదవ్ శుక్రవారం దశరథం కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు మధుసూదన్ రెడ్డి, వెల్దండ మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, నాయకులు నిరంజన్, లింగం, జంగిలి ఆనంద్, యాదగిరి, రవి, లింగం, సైదులు, వెంకటేష్, నాగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలంలోని తిప్పరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పిట్టెల నారాయణ, రాములు భూమిని కౌలుకు గాజర గ్రామానికి చెందిన ఈరటి కృష్ణయ్య, గణేష్, తిరుపతయ్యలు కొంత భూమిని కౌలుకు చేస్తుండగా మరికొంత భూమిని వేరే వాళ్ళు దున్నించుకోవటానికి గోకమల్ల శివశంకర్‌కు చెప్పగా అతను వెళ్లి ట్రాక్టర్‌తో దున్నుతుండగా మేము కౌలుకు తీసుకున్న భూమి దాటి వేరే పొలంలోకి ఎట్లా వెళ్తావని ఈరటి కృష్ణయ్య, గణేష్, తిరుపతయ్య అనే ముగ్గురు వ్యక్తులు ఈనెల 15వ తారీకు గోకమల్ల శివశంకర్ తలపై ఇనుప రాడుతో బలంగా కొట్టడంతో పాటు దుర్భాషలాడుతూ తిట్టారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి, శుక్రవారం డీఎస్పీ వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు. ఆయన వెంట ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డీ.ఈశ్వర్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు డీ.ఈశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యలయం ముందు నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్మికుల రెండు రోజుల టోకెన్ సమ్మెలో ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడంతో కార్మికులు కడుపు మార్చుకొని ఆరు నెలల నుంచి కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు రాకుంటే వాళ్ళు ఎలా జీవిస్తారని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.





ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రభుత్వంపై మండిపడ్డారు.కార్మికుల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించే తమ హక్కుల ను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బాల స్వామి, ఉపాధ్యక్షులు పరమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాల రాజు, వెంకటేష్ గౌడ్, మదు తారు నరసింహ, జానక మ్మ, సాయమ్మ, బాలస్వామి, నరసింహ, కలమురి వెంకట య్య, చెన్నయ్య, గోవిందమ్మ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పెంట్లవెల్లి అంబేద్కర్ విగ్రహం ముందు టెంటు వేసుకుని గ్రామపంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మెను శుక్రవారం నిర్వహించారు. శనివారం జరిగే కలెక్టరేట్ ముట్టడిని గ్రామ పంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, కారోబార్ కాజా, లక్ష్మి, శాంతమ్మ, ఎల్లమ్మ, కాశీం, రజిత, ఈశ్వర్, నరసింహ,



అలివేల తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట : గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం జరిగే కలెక్టరేట్ ముట్టడిని గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ అచ్చంపేట మండల అధ్యక్షులు జి.వేమయ్య, బల్మూరు మండలం అధ్యక్షులు నిరంజన్, వైస్ ప్రెసిడెంట్ కొండయ్య, కార్మికులు వెంకట్ రాములు, సత్య నారాయణ, స్కైలాబ్, బాలస్వామి, పద్మ, అంకమ్మ యశోద, ఈశ్వరయ్య, రాంబాబు, మహేష్ పాల్గొన్నారు.

'ఆర్థికాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన మహానుభావుడు'





నవతెలంగాణ-ఊరుకొండ

భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో భారత దేశం ఎంతగానో అభివృద్ధి చెందిందనీ.. దేశ ఆర్థిక అభివృద్ధిలో ఎనలే ని కృషి చేసిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని.. మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని.. భారతదేశ ప్రజలకు బాధాకరమని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము గోని వెంకటయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు వంగ సంతోష్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దార జంగయ్య, యూత్ కాంగ్రెస్ జడ్చర్ల అసెంబ్లీ సెక్రటరీ దార బంగారయ్య, ఊర్కొండ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్, రెవల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గెల్వలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంఠం నరసింహ, కంఠం యాద య్య, కంఠం రాములు, యువజన కాంగ్రెస్ ఇప్పపహాడ్ గ్రామ అధ్యక్షులు జెట్టి హరి కృష్ణ, కటికెల నాగ రాజు, జంగయ్య, సాయి, బాలయ్య, శ్రీశైలం ఉన్నారు.

తాడూర్ : మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మో హన్ సింగ్ గురువారం రాత్రి చనిపోయినందున మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు, సింగిల్ విండో చైర్మన్ రామచంద్ర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సందమల్లయ్య ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యారా రమేష్, మాజీ ఉపసర్పంచ్ బుచ్చయ్య, యారా కోటీశ్వర్, జెట్టి చంద్రయ్య, సంగమల వెంకట మేస్త్రి, వస్పరి మల్లేష్, మేస్త్రి ఎండి.మంజు, పోలేమోని వెంకటయ్య, పెనుపోతుల పర్వ తాలు, రామస్వామి, మండల నాయకులున్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దె రాములు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మో హన్ సింగ్ మృతి సందర్భంగా మౌనం పాటిస్తూ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ గంగనమోని తిరుపతయ్య, అమృత రెడ్డి, మాజీ ఎంపీపీ ఎద్దుల రాములు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మిద్దె మల్లేష్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముక్తార్, మార్కె ట్ కమిటీ డైరెక్టర్ నజీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దుల శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తే ఈశ్వర్, కుమ్మరి బాబు, పండ్ల పాష, వెంకటేష్ గౌడ్, కారుకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ బాలరాజ్, లేట్ల బాలస్వామి, వలియోద్దీన్, అంజాద్, తౌఫిక్, అన్ను, భూపాల్, బుచ్చన్న, లవ కుశ, నారాయణ గౌడ్, సైదుల్, ఆనంద్, వార్డ్ మెంబర్ మిద్దె కురుమయ్య, మిద్దె పర్వతాలు, మిద్దె సూరి పాల్గొన్నారు.

తెలకపల్లి : భారత మాజీ ప్రధానమంత్రి గొప్ప ఆర్థిక సంస్కర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెంద డం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ మండల, టౌన్ అధ్యక్షులు వారణాసి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ డెస్క్ : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నిబద్ధత, క్రమశిక్షణ, నిరాడంబరత మా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె ఆశయానికి ఆదర్శం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల జెఏసీ జిల్లా అధ్యక్షులు శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఎదుట జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు చేపడుతున్న 18వ రోజు సమ్మె శిబిరంలో భారత మాజీ ప్రధాన మంత్రి, ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు పూలమాల వేసి నివాళులు అర్పించి, మౌనం పాటించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష నాయకులు ప్రకాష్, అశోక్, సమ్మెలో పాల్గొన్న నాయకులు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులున్నారు.

వెల్దండ : భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారిపై మన్మోహన్ సింగ్ చిత్ర పటం ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కిసాన్ సేల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, మట్ట వెంకటయ్య, ఎర్ర శీను, రషీద్, తిరుపతిరెడ్డి, నారాయణ, కృష్ణ, శ్రీనివాస్ యాదవ్, రామస్వామి, రాజు, పుల్లయ్య, నాగేశ్వర్ గౌడ్, కడురామ్, రమేష్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, దండు నరసింహ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తగిలి కృష్ణయ్య అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ సల్వాది వెంకటయ్య, మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తగిలి వెంకట స్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగబాబు, పెద్దకొత్తపల్లి సింగిల్ విండో డైరెక్టర్ పండు చంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు శశికళ శివశంకర్, మాజీ వార్డు మెంబర్లు మహేష్ ఆచారి, ఎల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచులు మల్లేష్ యాదవ్, మషన్న కాంగ్రెస్ నాయకులు గాదరి చంద్రశేఖర్, బెట్టరి నాగరాజు,సీపీఐ నాయకులు స్వామి, లక్ష్మయ్య, సాయిలు, కల్వకోలు ఫోటోగ్రాఫర్ విజయకుమార్, గడ్డం యాదగిరి, బుడ్డయ్య, శంకర్ నాయక్, బ్యాగరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.









మర్రికి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేల పరామర్శ



నవతెలంగాణ-తిమ్మాజీపేట

తండ్రిని కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డిని పలువురు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని నేరేళ్లపల్లిలోని ఆయన ఇంటికి శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి పలువురు ప్రముఖులు పరామర్శించి జంగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట స్థానిక నాయకులు జోగు ప్రదీప్, దయాకర్ రెడ్డి, వేణుగోపాల్ గౌడ్, రాందేవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అడవి జంతువు కణితినీ వేటాడి చంపిన వ్యక్తికి రిమాండ్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ నల్లమల అడవి ప్రాంతంలో రెండు రోజుల క్రితం కొంతమంది వేటగాళ్ల వన్యప్రాణి కణితినీ వేటాడి మాంసాన్ని విక్రయిస్తుండగా అటవీ శాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని కణితి మాంసాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిందితుడు నిమ్మల వెంకటస్వామిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కొట్టు రిమాండ్ విధించింది. ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. వారిని కూడా త్వరలో పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపిస్తామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కే.చంద్రశేఖర్ తెలిపారు.

29న మున్నూరు కాపు వివాహ పరిచయ వేదిక

వెల్దండ : ఈ నెల 29న హైదరాబాద్ కాచిగూడ మ్యాడం అంజయ్య హాలులో రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో మున్నూరు కాపు వివాహ పరిచయ వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం నాయకులు చక్రపాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెళ్లి కానీ అమ్మాయిలు, అబ్బాయిలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని పరిచయం వేదికలో పాల్గొని మీ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవాలని కోరారు.

భూమిలేని వారికి రూ.12వేలు ఇవ్వాలి

- జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, పి.నరసింహ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఏటా రూ.12వేలు ఇవ్వాలని, గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, పి.నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానంలో భాగంగా తన మేనిఫెస్టోలో భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ వ్యవసాయ కార్మికులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తారని, అర్హులను ఎలా ఎంపిక చేస్తారని, ఇస్తారో లేదోనని సందేహాలు వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మిక స్వచ్ఛంద సంస్థలతో ప్రభుత్వమే సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామసభల్లో సూచన సలహాలతో లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు మాట్లాడుతూ వలస కార్మికులు, కూలి పని చేసుకునే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి వరకు కొత్త జాబ్ కార్డు ఇచ్చి పది దినాలు కల్పించాలని కోరిన పట్టించుకోలేని ప్రభుత్వం ఎలా రూ.12 వేలు ఇస్తుందని, ఇది దిగదుడుపు చర్యగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఒంటరి మహిళలు, ముసలివారనే పేరుతో పనికి రానివ్వకుండా అధికారులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంక్ అకౌంట్ లింకు పేరుతో వేలాది పేద ప్రజల జాబ్ కార్డులు రద్దుచేసి విమర్శించారు. ఈ ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పూనుకుంటే కూలీలతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ వర్మ, అధ్యక్షులు వర్ధం సైదులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, రైతు సంఘం శివ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షు లు బాలస్వామి, సహాయ కార్యదర్శి చింతల నాగరాజు, నందిపేట భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు సురేందర్, కాశన్న, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 4
నారాయణపేట
శనివారం డిసెంబర్ 28, 2024 www.navatelangana.com

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ .. సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





నవతెలంగాణ - మక్తల్

మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్‌సింగ్ ..సేవలు మరువలేనివి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్‌సింగ్ మృతి చెందడంతో శుక్రవారం మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రగాఢ సంతాపం తెలిపి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి చెంది ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు.దూరదృష్టి కలిగిన రాజనీతిజ్ఞుడిని దేశం కోల్పో యిందని అభిప్రాయపడ్డారు. ఆయన ఆర్థిక విధానాలు దేశంలో పేదరికం తగ్గిం చాయని, అపర జ్ఞానం సమగ్రతతో దేశాన్ని నడిపించారన్నారు. ఆర్థిక, సామా జిక విధానాలతో దేశాన్ని పునర్నిర్మించారన్నారు. సాధారణ కుటుంబంలో జన్మించిన ఆయన గొప్ప ఆర్థిక వేతగా ఎదిగారని, దేశ ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు విశేష కృషి చేశారన్నారు. 2004-14 మధ్యకాలంలో మన్మోహన్ సింగ్ రెండుసార్లు వరుసగా ప్రధానిగా పనిచేశారన్నారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా , ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవంతో ఆయన ప్రధానిగా తన హయాంలోజీడీపీ వృద్ధికి దోహదపడేలా ఆర్థిక సంస్కరణలు, ప్రభుత్వ పథకాలను అమలు పర్చారన్నారు. ముఖ్యంగా భారత్ -అమెరికా మధ్య అను ఒప్పందం, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ పథకం, ఆధార్ కార్డు, పంటల బీమా పలు సంస్కరణలు తీసుకొచ్చి దేశానికి పురోగతి సాధించిన ఘనత డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దక్కిందన్నారు. ఆయన దేశానికి చేసిన సేవలకు యావత్ భారతదేశం స్మరించుకుంటుందన్నారు.ఆయన ఆశయాలను భారత పౌరులుగా మనమం దరం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణేశ్ కుమార్, రవికుమార్, కౌన్సలార్ షంషుద్దీన్, మాజీ సర్పంచ్ చంద్రకాంత్‌గౌడ్ , మైనారిటీ జిల్లా అధ్యక్షుడు నూరుద్దీన్ , కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

భారతదేశం మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి చెందడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సంతాపం తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో మాజీ ప్రధాని స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటాని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్‌ను స్మరించుకుంటూ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి ఒక గొప్ప నాయకుని కోల్పోయిందన్నారు. ఆర్థిక విధానాలు దేశంలో పేదరికం తగ్గించాయని, అపర జ్ఞానం సమగ్రహతతో ఆయన దేశాన్ని నడిపించారన్నారు. రెండుసార్లు వరుసగా ప్రధాన మంత్రిగా, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా , ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవంతో అయన దేశానికి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్య క్షులు విగ్నేశ్వర్ రెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి , స్థానిక మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి , మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొక్కు శంకర్, డాక్టర్ రాఘవేంద్ర గౌడ్, నాసిర్ ఖాన్ , జమీర్ అలీ , ఇబ్రహీం సహబ్ , శివ రామరాజు , కుర్షిత్ సాహబ్ , మాజీ వార్డ్ మెంబర్ సమీతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మన్ననలు పొందాలి : డీఎస్పీ



నవతెలంగాణ - మక్తల్

పోలీసులు ప్రజల మన్న నలు పొందే విధంగా విధులు నిర్వర్తిం చాలని డీఎస్పీ ఎన్. లింగయ్య సూచించారు. శుక్ర వారం వార్షిక తనిఖీల్లో భాగంగా మక్తల్ పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ ఎన్. లింగయ్య తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనం తరం పోలీస్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించి వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూయ ప్రతిరోజు పోలీస్ స్టేషను పరిశుభ్రంగా ఉంచాలని, వారానికి ఒకసారి శ్రమదాన కార్యక్ర మం నిర్వహించాలని సూచించారు. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండాలని , బాధితులు ఏ సమయంలోనైనా పోలీస్ స్టేషన్‌కు వస్తే అందరికీ సమాన న్యాయం అందేలా చూడాలని, బాధితులు తీసుకువచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లో పెండింగ్లో ఉంచరాదని సూచించారు. ఒకవేళ ఫిర్యాదు పెండింగ్‌లో ఉంటే ఫిర్యాదుకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు బాధితులకు తెలుపుతూ ఉండాలని, ప్రజలకు పూర్తి భద్రత, భరోసా కల్పించాలని సూచించారు. అను మానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్‌తో తనిఖీలు చేయాలని, అక్రమ వ్యాపారాలు చేసే వారిపై, రౌడీలు, సస్పెక్ట్స్ వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ ఫైల్స్‌పై తనిఖీ నిర్వహించి పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తిచే యాలని సూచించారు. వర్టికల్స్ నిర్వహణ, ఆన్‌లైన్‌లో కేసుల వివరాలు నమోదు చేయడం తదితర విష యాలపై అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి పిటిషన్ ను ఆన్‌లైన్లో నమోదు చేయాలని అన్నారు. సాంకే తికంగా ప్రతి ఒక్కరూ అవగా హన కలిగి ఉండాలని సూచించారు. దొంగదనాల నివారణకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి బ్లూ కోట్స్, పెట్రో కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘ ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు జీడీ ఎంట్రీ, సిబ్బందికి రోల్ కాల్స్ నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ప్రజలకు సీసీ కెమెరాలపై అవగాహన కల్పించి, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాళ్ల చూపే మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్ , ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - ధన్వాడ

జాతీయస్థాయి నెట్‌బాల్ పోటీలకు కొండాపూర్ గిరిజన గురుకులం క్రీడాకారుడు శ్రీనివాస్ ఎంపికయ్యారని నెట్ బాల్ అకాడమీ చైర్మన్ ప్రిన్సిపాల్ రాజారాం , పీడీ కోచ్ డా. రామ్మోహన్ గౌడ్ శుక్రవారం ఓ సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి 31 వరకు తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలోని ఆర్‌ఎంకే ఇండోర్ స్టేడియంలో జరిగే 30వ జాతీయ స్థాయి సబ్ జూనియర్ నెట్‌బాల్ పోటీలకు స్థానిక కొండాపూర్ గిరిజన గురుకులంలో పదవ తరగతి చదువుతున్న శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు తరపున పాల్గొనుటకు ఎంపికయ్యారు. క్రీడాకారుడు నవంబర్ నెలలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో జరిగిన 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలబాలికల పోటీలలో నారాయణపేట జిల్లా జట్టు తరపున పాల్గొని ప్రతిభ కనబరిచి ఈ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థి ఎంపిక పట్ల కొండాపూర్ గిరిజన గురుకులం వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ , సాంబయ్య నాయక్ , ఆంజనేయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



జీ.పీ కార్మికుల హామీలను అమలు చేయాలి

- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్

నవతెలంగాణ - మక్తల్

గ్రామపంచాయతీ కార్మికుల హామీలను నెరవేర్చాలని టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్. కిరణ్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఈ నెల 27, 28 తేదీల్లో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెలో భాగంగా శుక్రవారం మక్తల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట టెంట్ ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీ యూ సీ ఐ జిల్లా అధ్య క్షులు ఎస్ కిరణ్, తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, జిల్లా నాయకులు నరేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ.. తమ ఆరోగ్యా లను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరి ంచాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నాయని విమర్శించారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకు ండా వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సి పాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఒకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం.. రూ.16,500 లు చెల్లిస్తుంటే.. గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం రూ.9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారన్నారు. దీంతో కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అను భవం లేని పనులు చేయించడంతో అనేక మంది మృత్యు వాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్ట బద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామ పంచాయతీ కార్మికు లకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పీఎఫ్, ఈ ఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుం బంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామ పంచాయతీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, చంద్రప్ప నరసింహులు లక్ష్మమ్మ, సాయప్ప , లక్ష్మయ్య , నర్సిములు, మల్లేష్ , అంజి , మహేష్ , హనుమంతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

జీ.పీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- రైతుసంఘం జిల్లా కార్యదర్శి అంజయ్యగౌడ్

నవ తెలంగాణ - నారాయణపేట

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్యగౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని టోకెన్ సమ్మెను నిర్వహించారు. నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో గ్రామ పంచా యతీ వర్కర్ల ఆధ్వర్యంలో శుక్రవారం అంబాభవానీ గుడి దగ్గర నుంచి ఎంపీ డీవో కార్యా లయం వరకు జీపీ కార్మికులు ర్యాలీగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్యగౌడ్ హాజరై వారికి మద్దతు తెలిపి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, జీ.పీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఇందిరమ్మ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత గ్రామ పంచాయతీ వర్కర్లకు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ రామకృష్ణ , సీఐటీయూ మండలకార్యదర్శి జోషి, తాయప్ప, గ్రామ పంచాయతీ వర్కర్లు చంద్రప్ప, వెంకటప్ప , శివానంద్ , ఎల్లప్ప , బాలప్ప తదితరులు పాల్గొన్నారు





కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ధన్వాడ

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.18000 చెల్లించాలని సర్క్యులర్ నంబర్ 51 రద్దు చేసి బిల్ కలెక్టర్, కారోబార్లకు ప్రత్యేక హోదా కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ నెల 27, 28 రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల టోకెన్ సమ్మెకు గ్రామపంచాయతీ కార్మికుల జేఏసీ పిలుపునిచ్చింది. ఇందులో బాగంగా శుక్రవారం ధన్వాడ మండల కేంద్రంలో టోకెన్ సమ్మె కు యూనియన్ మండల నాయకులు బీ. బాలకృష్ణ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్ రామ్ టీయూసీఐ జిల్లా నాయ కులు రాము , సీఐటీయూ జిల్లా నేత డీ. కృష్ణయ్య ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలని గత ప్రభుత్వంలో ధర్నాలు దరఖాస్తులు పెట్టుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ సమస్యను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పుడైనా దిగివచ్చి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరి ంచాలని కోరారు. మొండిగా వ్యవహరిస్తే పూర్తి స్థాయి సమ్మెకైనా సిద్ధం అని హెచ్చరించారు. అం తకు ముం దు మాజీ భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచా యతీ యూనియన్ నాయకులు ఇమాన్, భాను , నా గప్ప,ఎర్రప్ప, రవికుమార్ , లక్ష్మణ్ , ఆంజనేయు లు, వెంకటేశ్వరి, రాజునాయక్ , గడ్డం రాజు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల సర్వేతో ..పేదల్లో చిగురిస్తున్న ఆశలు

నవ తెలంగాణ - ఊట్కూర్

సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు ప్రస్తుతం జరుగుతున్న ఇంద్రమ్మ ఇళ్ల సర్వేలతో వారి సొంతింటి కల నెరవేరుతోందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.తమ సొంత ఇల్లు ఏర్పడుతుందని వేయికళ్లతో ఎదురు చూ స్తున్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు. మహిళల కోసం సర్వే చేపడుతోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల ఆధారంగా అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి వారి స్థితిగతులను పరిశీలించి ప్రత్యేక మొబుల్ యాప్‌లో సర్వే చేసి పొందుపరుస్తున్నారు. దరఖాస్తు దారులకు సొంత జాగా ఉంటే అలాగే నివాసం ఉన్న ఇంటి ఫోటో తీసి అప్లోడ్ చేస్తున్నారు. సర్వే అనంతరం ప్రభుత్వం నిరుపేదలను గుర్తించి వాళ్లకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆలోచనలు కార్యచరణ ప్రకారం ముందుకు వెళుతుంది.



అద్దె ఇంట్లో నివాసాలు..

మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా వాటిలో వందలాది మంది సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో నివాసాలు ఉండే పరిస్థితి ఏండ్ల తరబడి కొనసాగుతుంది. మరో పక్క సొంత ఇల్లు ఉన్న పెద్ద కుటుంబలు ఉండడంతో ఇల్లు చిన్నగా ఉండడంతో ఇల్లు సరిపోయే పరిస్థితి లేకపోవడంతో కొంతమంది అద్దె ఇంట్లో ఉండే పరిస్థితి నెలకొన్నది. మరి కొంత మందికి పూరి గుడిసేల్లో ఉండే పరిస్థితి నెలకొన్నది. ప్రభుత్వం అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పడంతో అద్దె ఇంట్లో పూరి గుడిసెల్లో గడుపుతున్న వారిలో సొంత ఇల్లు వస్తుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు. మరో పక్క మండలంలోని గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు సర్వే మొదలవడంతో దరఖాస్తుదారులలో సంతోషం వ్యక్తమవుతోంది. ఇంద్రమ్మ ఇళ్ల సర్వే నిబంధనల మేరకు.. ఎక్కడ పొరపాట్లకు తావు లేకుండా వివరాల సేకరణ యాప్‌లో నమోదు పై ఉద్యోగులకు ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు ఆధార్ , రేషన్ కార్డుల నెంబర్లు నమోదు చేసుకుంటూ సొంత స్థలం ఉందా అద్దెకు ఉంటున్నారా తదితర అంశాలపై ఆరా తీయటమే కాకుండా సొంత స్థలం ఉంటే వాటికి సంబంధించిన పత్రాలను పరిశీలించి ఫోటోతో వివరాలను మొబైల్‌లో అప్లోడ్ చేస్తున్నారు. ఈ నెల చివరి వరకు సర్వే పూర్తి చేయాలని లక్ష్యంతో అధికారులు ముందుకు వెళుతున్నారు



రోడ్డు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ

నవ తెలంగాణ - నారాయణపేట

వాహనదారులు విధిగా రోడ్డు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ఐ రేవతి సూచించారు. ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట పోలీసుల ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రేవతి, ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనాలకు సరైన పత్రాలు కలిగి ఉండాలని, లేనిచో వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా ధరించాలని సూచించారు. వాహనాలు నడిపే సమయంలో వాహనానికి సంబంధించిన ఆర్ సీ, డ్రైవింగ్, లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. వాహనాలకు నెంబర్ ప్లేటు తప్పనిసరిగా వేయిం చుకోవాలని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపరాదని, లేనిచో చట్ట ప్రకారం చర్యలు తప్పవని సూచించారు. త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడుప రాదని, రాష్ డ్రైవింగ్ చేయరాదని, మైనర్లు వాహనాలు నడుపు రాదని సూచి ంచారు. ఆటోలలో పరిమితికి మించి ప్రజలను విద్యార్థులను ఎక్కించుకో రా దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు..

నేడు నూతన డప్పు కళాకారుల మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకురావాలని కోరుతూ శనివారం నిర్వహించనున్న లక్ష డప్పులు -వేయి గొంతులు దండోరా మహా ప్రదర్శనకు మద్దతుగా పెద్దకొత్తపల్లి డప్పు కళాకారుల మండల కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని మాదిగ దండోరా డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బొప్పల్లి సుల్తాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు పీఎంఆర్ గార్డెన్స్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న డప్పు వాయించే మాదిగ డప్పు కళాకారులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మాజీ ప్రధా మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ - తిమ్మాజిపేట

కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ మృతి చెందడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూపీఏ హయాంలో పదేళ్ల పాటు మన్మోహన్ సింగ్ ప్రధానిగా తన సేవలు అందించారాని కొనియాడారు. ఆర్థిక సంస్కరణలు, రాజకీయ స్థిరత్వం ప్రతి భారతీయుడి జీవితాన్ని ఉద్ధరించడానికి అంకితభావం దేశ వారసత్వ మార్గాన్ని చూపారు. సమర్థవంతమైన నాయకత్వానికి పేరుగాంచిన అతను దేశ సంక్షేమం కోసం బలమైన నిబద్ధతతో కఠినమైన నిర్ణయాలు తీసుకున్న సూత్రప్రాయ వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దానం బాలరాజు, ముబారక్, మేడవులు, ఎండీ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య చంద్రమౌళి, బంగారు తదితరులు పాల్గొన్నారు.

బాధితున్ని పరామర్శించిన మాజీ ఎం.పీ.పీ

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండలంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య గత కొంత కాలంగా గొంతు నొప్పితో బాధపడుతూ నిన్న హైదరాబాద్ ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో సర్జరీ చేయడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శుక్రవారం కామినేని ఆస్పత్రికి వెళ్లి చంద్రయ్యను పరామర్శించి ఆయన ఆరోగ్యంపై ఆస్పత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చాలని డాక్టర్లకు సూచించారు. కుటుంబ సభ్యులకు అదేర్య పడద్దని వారికి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట సుదర్శన్‌రెడ్డి , మాజీ ఉపసర్పంచ్ కొండల్ రావు , మండ్ల సత్యానారాయణ , గ్రామ పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలయ్య ,మాజీ వార్డ్ మెంబర్ బోధస్ లక్ష్మీ నిరంజన్ , గాలి రెడ్డి, చంద్రశేఖర్ ,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు , మేకల సుధాకర్, మేకల శంకరయ్య , సత్యనారాయణ, రాజు , భయ్య అంజి ,మైబు ,గ్రామ పెద్దలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయండి

- తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ఐ. శ్రీధర్ రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం 20-20ని అమలు చేయాలని, ఇన్కమ్ టాక్స్ పరిధిని పెంచాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కి తెలంగాణ ప్రాం త ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని , వెంటనే జాతీయ విద్యా విధానం 2020 ని అమలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ మినహాయింపు పరిధి నుంచి రెండు రీజియన్లలో రూ.5 లక్షల వరకు పెంచేందుకు కృషి చేయాలని కోరారు.

మాజీ ప్రధాని మృతి దేశానికి తీరని లోటు

- ఎర్రవల్లి మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - ఇటిక్యాల

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి దేశానికి తీరనిలోటు అని ఎర్రవల్లి మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం జోగుళాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం బాధాకరం అంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంక టేష్ యాదవ్, నీలి శ్రీనివా సులు జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ చైర్మన్ , సోమనాద్రి , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రుక్మానందరెడ్డి , పెద్ద లక్ష్మన్న , బజారి , వెంకటన్న , ఎం వెంకటేష్ , నాగరాజు , ఉమాపతి నాయుడు , సీతారాముడు , అల్లా బకాష్ , గార్లపాడు అల్లా బాకష్, సుందర్ , ఆదాం, యువరాజు , నారాయణ , నర్సింహా రెడ్డి , బాల్‌రామ్ , శ్రీనివాస రెడ్డి , ప్రభుదాస్ , రవి , రాజుకుమర్,లింగరాజు , బిచుపల్లి తదితరులు పాల్గొన్నారు.





మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి..

నవతెలంగాణ - గట్టు

మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి రిటైర్డ్ ఎంఈఓ సత్యనారాయణ సీనియర్ సిటిజన్ గోవిందప్ప తదితరులు మండల కేంద్రంలోని గ్రామ పంచా యతీ వద్ద భారత మాజీ ప్రధాని చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశం ఆర్థికంగా కష్ట సమయంలో ఉన్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణను అమలు చేయడంతో ఆర్థికంగా నిపుణులుగా ప్రదర్శించారన్నారు. ఆర్థిక నిపుణుడిగా పీ.వీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నంత శిఖరాలకు చేరుకున్న భారతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు.

మన్మో హన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని, శోకతప్తులైన వారి కుటుంబసభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ వీరన్న , మెడికల్ షాప్ రవి, నాగ రా జు, బోయ దేవన్న , యు శ్రీనివాసులు, ఎం నాగరాజు , గడ్డంమీద నర్సి ము లు, సల్కాపురం బుడ్డన్న ,అయిజ రాజు , బొగ్గుల వీరప్ప, మీదింటి తాయప్ప, ఉప్పర్‌కృష్ణ ,ఉప్పర్ వీరేష్, గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

పీజేపీ క్యాంపులోనే .. కోర్టు సముదాయాన్ని ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా బార్ అసోసియేషన్ చేపట్టిన నిరసన దీక్షకు బీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య, రాష్ట్ర పార్టీ సీనియర్ నాయ కులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, అతికూరు రహమాన్, హను మంతు, టవర్ మా గ్బుల్, బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షుడు మత్తాలి, దండోరా ఆంజనే యులు, అయిజ అఖిలపక్షం అధ్యక్షుడు ఆంజనే యులు, పౌర హక్కులు నేత విజయ్ భాస్కర్ రెడ్డి, మెడికల్ తిరుమల్ రెడ్డి, వినోద్, తూముకుంట కృష్ణ, బుడగ జంగం కృష్ణ, అశ్వమారెప్ప తదితరులు శుక్రవారం సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ జిల్లా కోర్టుకు పూడురు శివారు స్థలాన్ని కేటా యిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గద్వాల ప్రజలకు ఏమాత్రం ఉపయోగం లేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హాయంలోనే స్థల సేకరణ, నిధుల కేటా యింపు జరిగిందని అన్నారు. మెజారిటీ న్యాయవాదులు ఆ స్థలం వద్దని తీర్మా నం చేసి విధులు బహిష్కరణ చేప్పట్టిన నేపథ్యంలో పార్టీ లో ఈ విషయమై చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. తాము కూడా ప్రజలు, కక్షిదారుల కోణంలో ఆలో చించి న్యాయవాదులు చేస్తున్న ఆందోళన న్యాయ బద్ధమైందని అన్నారు. జిల్లా ప్రజలకు ఆమోదమైనా స్థలంలోనే కోర్టు నిర్మించాలని కోరారు. తక్షణమే జిల్లా కలెక్టర్ ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులు స్పందించి అనంతపురం గుట్టలో కాకుండా పీజేపీ క్యాంపులో కొనసాగించాలని కోరారు.



చీకట్లో అక్రమ ఇసుక తవ్వకాలు

- దుందుభీవాగులో నిల్వచేసిన ఇసుక దంపులు
- అక్రమ రవాణా ఇసుకను అరికట్టాలి
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్‌రావు



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతలం మండలం పరిధిలోని 9 నెలల నుంచి దుందుభీ వాగు నుంచి పెద్దాపూర్ గ్రామానికి చెందిన కొంతమంది రాత్రి సమ యంలో ఇసుక దందా యథేచ్ఛగా చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొత్త రవీందర్ రావు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకులు కొందరు దుందుబీ నదికి ఉన్న వ్యవసాయ భూములను ఆసరాగా చేసుకుని రాత్రి సమయంలో జేసీబీ ద్వారా ఇసుకను డంపు చేసి వివిధ గ్రామాల నుంచి ఇసుక కొరకు రాత్రి సమయంలో వచ్చే ఇసుక ట్రాక్టర్లను తమ వ్యవసాయ పొలం ద్వారా ముగ్గురు వ్యక్తులు వాగులోకి పంపించి ఒక ట్రాక్టర్ 1000 చొప్పున వసూల్లు చేసి సొమ్ముకాజేస్తున్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గతంలో ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వ అవసరాల కొరకు ఉన్నతా ధికారుల ఆదేశాలతోటి ఉదయం పూట ఇసుక తరలిస్తే ప్రభుత్వం ఇసుక వ్యాపారం చేస్తుందని ఉన్నతాధికారుల మీద, పోలీసు అధికారుల మీద లోకాయుక్తకు పోయి కేసులు వేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ పరిపాలనలో రోడ్డుపై పోతున్న గత ప్రభుత్వాన్ని, అధికారులను వేధించిన వ్యక్తి ఈరోజు యథేచ్ఛగా తమ వ్యవసాయ పొలం గుండా ట్రాక్టర్లను వాగులోకి పంపి సొమ్ము చేసుకుంటున్నా అధికారులు గాని, పోలీసు యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలోని ఎవ్వరైనా ఇల్లు కట్టుకోవాలన్నా ఇసుక అవసరం ఉంటే ప్రభుత్వ అధికారులు విచారణ చేసి అనుమతులు ఇస్తే బాగుం టుందన్నారు. కాని కొందరు రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని రాత్రి సమయంలో ఇసుక వ్యాపారం చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా నడుస్తున్నా విష యాలను రాత్రి సమయాలలో పహారా కాస్తున్న వారికి సమాచారం చేరవేసిన చూసి చూడనట్లు వదిలి వేయడం కొందరు పోలీసు వారు ట్రాక్టర్ యాజమానులతోటి లోపాయ ఒప్పందం తోటి ఉప్పునుంతల మండల కేంద్రంలో కొన్ని దుకాణ యాజమాను లకు ఫోన్ పే ద్వారా పైసలే ట్రాన్స్పర్ చేయించుకుంటున్నారు. ఈ విషయాన్ని గత కొన్ని రోజుల నుంచి గ్రామస్తులు, ట్రాక్టర్ యజమానులు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ విషయం పోలీసు పై అధికారులకు తెలువకుండా కొందరు చూసుకుంటున్నారు. కావున పై అధికారులు విచారణ చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని కొందరు భూ యాజమానులు వారి పొలాల గుండా వాగులోకి ట్రాక్టర్లు పోకుండా వాగు ఒడ్డున జేసీబీతో కందకాలు తీయాలని, అధికారులు నిఘా పెంచాలని ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరారు.





కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా కేంద్రంలోని అగ్రికల్చర్ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో కేంద్రమంత్రి బండి సంజయ్‌ని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వామి వివేకానంద చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రిని ఎమ్మెల్యే కోరారు. నవోదయ స్కూల్, సైనిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయంతో పాటు గట్టులో ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. గద్వాల-రాయచూర్ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించాలని, ప్రజల రాకపోకలతో పాటు రవాణా సౌలభ్యం పెరుగు తుందని రాయచూర్ ఎమ్మెల్యే డాక్టర్ శివరాజ్ పాటిల్‌తో కలిసి ఎమ్మెల్యే కోరారు. కేంద్ర మంత్రి సానుకులంగా స్పందించారు. త్వరలోనే గద్వాల సంబం ధించిన అభివృద్ధి కార్యక్రమాలకు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు కాంగ్రెస్ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ దౌలు,రాయచూర్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామ కృష్ణ నాయుడు నాయకులు ఉరుకుందు, గోవిం దు, కురుమన్న, ధర్మ నాయుడు ,యుగంధర్ గౌడ్, కొత్త గణేష్, రాజు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు



నవతెలంగాణ - గట్టు

క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు అన్నారు. శుక్రవారం క్రిస్మస్ పర్వదినం, నూతన సంవత్సరం సందర్భంగా గట్టు మండలం ఇందువాసి గ్రామంలో నిర్వహించిన కబడ్డీ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా నాయకులు బాసు హనుమంతునాయుడు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు గత కేసీఆర్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. కబడ్డీ మన భారతదేశపు క్రీడ అని, క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. టోర్నమెంట్లో ఓటమీ, గెలుపు సహజమని అన్నారు. అంతకు ముందు బాసు హనుమంతు నాయుడుకు గ్రామస్తులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఆయన్ని కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, మాజీ సర్పంచ్ దులయ్య, రాజు నాయుడు, ఎస్.రాము నాయుడు, బాసు బోజ్జయ్య నాయుడు, నల్ల రెడ్డి, నరేష్, మాచర్ల లోకేష్, తిమ్మప్ప, భీమన్న, ఆంజనేయులు, భీమేష్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సుడిగాలి పర్యటన



నవతెలంగాణ - మల్దకల్

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా శుక్రవారం ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి మండలంలోని పెద్దపల్లి , అమరవాయి సద్ద లోనిపల్లి, మల్దకల్, నేతు వానిపల్లి తండా, నేతువానిపల్లి, ఉలిగేపల్లి, బిజ్జారం గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఆయా గ్రామాలలో ఇంద్రమ్మ ఇళ్ల సర్వేలో జాప్యం జరుగుతుందని, ఈ రోజు సెలవు ఉన్నా కూడా ఎంపీడీవో సుడిగాలి పర్యటన చేసి పంచాయతీ కార్యదర్శులను కచ్చితంగా అనుకున్న ప్రకారం సర్వే అయిపోయే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మాజీ ప్రధాని మృతి ఉండి సెలవు ప్రకటించిన కూడా ఆయా గ్రామాలలో ఇంటింటి సర్వే లో పాల్గొని ఆయా గ్రామపంచాయతీలలో కార్యదర్శులు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డికి చేదోడువాదోడిగా ఉండి సర్వేను దిగ్విజయంగా నిర్వహించారు.

సీఎం కప్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ నుంచి రాష్ట్రస్థాయి సీఎం కప్ ఆత్యా పత్య క్రీడల్లో పాల్గొడానికి ధరూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల జీహెచ్ఎం ప్రతాపరెడ్డి , వ్యాయామ ఉపాధ్యాయుడు వీ. శ్రీనివాసులు తెలిపారు. ఈ నెల 27 నుంచి 29 వరకు హైదరాబాద్ సరూర్నగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి ఆత్యాపాత్య పోటీలలో పాల్గొంటున్నట్లు తెలిపారు. సీఎం కప్ పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్లజీహెచ్ఎం, వ్యాయామ ఉపాధ్యాయుడు వారిని అభినందించారు.

పాన్‌షాప్ దొంగల అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు : ఎస్ఐ

నవతెలంగాణ - తెలకపల్లి

పాన్ షాప్ లో చోరీ చేసిన వ్యక్తులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు. మండల కేంద్రంలో 13న బస్టాండ్ ఆవరణలో రమేష్ పాన్ షాప్‌లో చోరీ జరగగా కేసు నమోదు చేసి విచారణ జరుగు తుండడంతో శుక్రవారం మండల కేంద్ర ంలో లింగాల వెళ్లే రోడ్డులో అనుమా నస్పదంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను పట్టుకొని చింతకుంట్ల ఆంజనేయులు, బోరిగ అఖిల్, మరో ముగ్గురు బాల నేరస్తులు దొంగతనాన్ని తామే చేసినట్లు ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరిని నాగర్కర్నూల్ న్యాయమూర్తి ముందు హాజరు పరచగా న్యాయమూర్తి ఆదేశంపై రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.

ఆర్థికసాయం

నవతెలంగాణ - నవాబ్ పేట

మండల పరిధిలోని తీగలపల్లి గ్రామానికి చెందిన సాకలి బాలకృష్ణమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందింది. దీంతో అదే గ్రామానికి చెందిన నెత్తికోప్పుల ఆశన్న ఆయన అంతక్రియల ఖర్చుల కోసం తన వంతు సహకారంతో రూ.4000లను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
ఉమ్మడి మహబూబ్‌నగర్
శనివారం | డిసెంబర్ 28.2024 | www.navatelangana.com



బాలోత్సవం.. పిల్లల్లో ఉత్సాహం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

పిల్లల మరి బాలోత్సవం పేరు చెప్పితే పిల్లల్లో ఉత్సాహం పెరగాలని , ప్రతి ఏటా విస్తరించి విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణం లో బృందా వన్ గార్డెన్ లో 3 బాలోత్సవంలో పాల్గొని ప్రసంగిస్తూ పిల్లల లో దాగిన నైపుణ్యాలను వెలికితీసే బృహత్తరమైన కార్యక్రమం అని అన్నారు. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు ఈ కమిటీ కృషి చేయాలని తెలిపారు. పిల్లల ఆటపాటలు చూస్తే ఎంతో ఆనందంగా ఉందని ప్రభుత్వం తరఫున వచ్చే ఏడాదికి పూర్తి సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.అవసరమైతే జిల్లా కేంద్రంలో ఉన్న శిల్పారామంలో ఏర్పాటు చేసుకున్నందకు ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తుందన్నారు ముందుండి నడిపిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని, ఇక్కడ రాగానే మనసు సంతోషంతో నిండిపోయిందని అన్నారు.



















మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి.



నవతెలంగాణ నవాబ్ పేట

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల మండల కేంద్రము లోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఆయనచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.గొప్ప మేధావిని భారతదేశం కోల్పోయిందని వారి మరణం దేశానికి తీరని లోటని ఆయన అన్నారు. పీవీ నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు వారి మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఉన్నత స్థితికి చేర్చారని, రాబోయే 100 సంవత్సరాలు కూడా దేశానికి వారు చేసిన సేవలను భావితరాలు గుర్తు చేసుకుంటాయని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా ఎంతోమంది ఎన్నో అడ్డంకులు సృష్టించినా అందరిని ఒప్పించారని, తెలంగాణ రాష్ట్రం ఇస్తామని మాట ఇచ్చాం కాబట్టి, మాట ప్రకారం తెలంగాణ ఇవ్వాల్సిందే అని ఆయన తెలంగాణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చారని, , వారికి తెలంగాణ ప్రజలు రుణపడి ఉన్నారని ఆయన తెలిపారు. ఆయన ప్రధాన మంత్రి గా ఉన్నప్పుడు అట్టడుగు వర్గాల వారి సంక్షేమానికి కృషి చేశారని, వారి హయాంలో నే రైట్ టు ఎడ్యుకేషన్, ఆర్టీఐ లాంటి చట్టాలతో పాటు పేదవారికి సంవత్సరం లో వందరోజులు పనిదినాలు కల్పించి వారికి అండగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట్ల రాజేష్ రామకృష్ణ సేట్ తిరుపతయ్య బంక వెంకటయ్య బంక ఆంజనేయులు శివ కుమార్ శ్రీనివాస్ యాదవ్ ప్రేమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

నవతెలంగాణ మహమ్మదాబాద్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకున్ని కోల్పోయిందని మాజీ డిసిసిబి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ,మాజీ ఎంపిటిసి చెన్నయ్య, అనంతయ్య గుప్తా, ముకుందం,సురేష్,పత్తి గోపాల్, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

